# ‘అల్పాహారం’తో ఆరోగ్యం



రంగారెడ్డి, అక్టోబర్ 6(నమస్తే తెలంగాణ): ‘సీఎం కేసీఆర్ చేపడుతున్న అనేక కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లా వేదికగా నిలుస్తోంది. గత జూన్ నెలలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో హరితోత్సవ వేడుకలను సీఎం కేసీఆర్ జిల్లాలోని తుమ్మలూరు నుంచే లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న

**ప్రతిష్టాత్మక పథకానికి రంగారెడ్డి జిల్లా నుంచే శ్రీకారం**
**‘సీఎం అల్పాహారం’ పథకాన్ని ‘రావిర్యాల’ పాఠశాలలో ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి**
**జిల్లాలో 1,310 ప్రభుత్వ పాఠశాలలు**
**1,43,500 మంది విద్యార్థులకు లబ్ధి**

‘సీఎం అల్పాహారం’ కార్యక్రమానికి మరోసారి రంగారెడ్డి జిల్లా వేదికగా నిలిచింది. శుక్రవారం వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ‘రావిర్యాల’ ఉన్నత పాఠశాలలో ‘అల్పాహారం’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలలో లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. దసరా నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం అమలు కానుంది.

**విద్యార్థుల పస్తులకు చెల్లు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న వారిలో పేద కుటుంబాలకు చెందిన వారే ఉంటున్నారు. తల్లిదండ్రులు కూలీ పనులు, ఇతర పనులకు వెళ్లే సందర్భంలో ఉదయం వేళల్లో విద్యార్థులు ఖాళీ కడుపులతోనే పాఠశాలలకు వస్తున్నారు. ఉదయం వేళల్లో రాగి జావ, మధ్యాహ్న వేళ సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నప్పటికీ, ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ మానవీయతతో విద్యార్థుల పస్తులకు చెల్లు పలికేలా ‘సీఎం అల్పాహార పథకం’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అమలులోకి తెచ్చారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ ఈ పథకం కింద నిత్యం అల్పాహారాన్ని అందిస్తారు. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలోని పాఠశాలలు, విద్యార్థుల వివరాలు**

| పాఠశాలలు | పాఠశాలల సంఖ్య | విద్యార్థులు |
|---|---|---|
| ప్రాథమిక పాఠశాలలు | 881 | 63,000 |
| ప్రాథమికోన్నత పాఠశాలలు | 181 | 15,500 |
| ఉన్నత పాఠశాలలు | 248 | 65,000 |

**‘సీఎం అల్పాహారం’ పథకం మెనూ ఇలా..**

| | |
|---|---|
| సోమవారం: | ఇడ్లీ, సాంబారు లేదా గోధుమ రవ్వ, ఉప్మా, చట్నీ |
| మంగళవారం: | పూరీ, ఆలూకుర్మా లేదా రవ్వతో టమాటా బాత్, సాంబారు |
| బుధవారం: | ఉప్మా, సాంబారు లేదా బియ్యం రవ్వ కిచిడీ, చట్నీ |
| గురువారం: | చిరుధాన్యాల ఇడ్లీ, సాంబారు లేదా పొంగల్, సాంబారు |
| శుక్రవారం: | ఉగ్గాని/అటుకులు/చిరుధాన్యాల ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ |
| శనివారం: | పొంగల్, సాంబారు లేదా వెజిటబుల్ పులావ్, రైతా/ ఆలూకుర్మా |



విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

## కష్టపడి చదివితే బంగారు భవిష్యత్

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 6 : ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించటం కోసం ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ద్వారా ఇడ్లీ, వడ, పూరి, ఉప్మ, కిచిడి, పొంగల్, దోస వంటి తదితర పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే టిఫిన్ చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేశ్, ఇబ్రహీంపట్నం మార్కెట్‌కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, సర్పంచ్ రవణమోని మల్లీశ్వరి జంగయ్య, ఎంపీటీసీ పి.అనసూయ సీతయ్య, సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీడీపీవో శాంతిశ్రీ, ఎంఈవో వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ పరమేశ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐలేష్, నాయకులు జంగయ్య, వెంకటేశ్, జగదీశ్, జగదీశ్వర్, లింగం, రాజు, రాజేశ్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పరమేశ్, ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**
**మండల కేంద్రంలో సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం**

కడ్తాల్, అక్టోబర్ 6: ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘సీఎం బ్రేక్ ఫాస్ట్’ పథకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థుల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడానికి సర్కార్ ఆరు రోజులకు ఆరు రకాల టిఫిన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే టిఫిన్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఉప సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, రైతుబంధు సమితి మండల, గ్రామాధ్యక్షుడు వీరయ్య, నర్సింహ, బాలకృష్ణ, వార్డు సభ్యులు భిక్షపతి, రామచంద్రయ్య, ఎంఈవో సర్దార్‌నాయక్, ఎంఎన్‌వో జంగయ్య, నాయకులు రంగయ్య, లింగం, వెంకటేశ్, నాగార్జున్, హెచ్‌ఎంలు శ్రీనివాసులు, పురుషోత్తంరెడ్డి, పర్వతాలు, రామనాథం, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రాధాకృష్ణారెడ్డి, యాదయ్య, పద్మ, మల్లయ్య, శ్రీనివాసచారి, రత్నమాల, చంద్రమోహన్, పద్మావతమ్మ, ఇంద్రారెడ్డి, జంగయ్య, కౌసల్యా, శోభారాణి, భాస్కర్‌రావు, సునీత, జయేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కాశిరెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత

**ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

షాద్‌నగర్, అక్టోబర్ 6: విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత అని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు వారు అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, హన్యనాయక్, ఆనంద్, యాదగిరి, శివకుమార్, హరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

## గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

తుర్కయాంజాల్, అక్టోబర్ 6 : సీఎం కేసీఆర్ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో రూ.2 కోట్ల 50 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గాలకు ప్రత్యేక నిధులు అందజేస్తుందని అన్నారు. అభివృద్ధి కార్పొరేషన్ (టీయూఎఫ్‌ఐడీసీ)ద్వారా రూ.10 కోట్లు మంజూరు చేయించగా, తాజాగా మరో రూ.15 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రంగారెడ్డి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వెంకటరమణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు మాధవి, రవీందర్‌రెడ్డి, భాగ్యమ్మ, కీర్తన, నారని కవిత, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, రాగన్నగూడ మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకులు కందాడి లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, చిన్నయ్య, పోరెడ్డి నర్సింహారెడ్డి, అశోక్, శంకర్, ఉపేందర్ పాల్గొన్నారు.కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వేంకటేశ్వర్‌రావు, బస్తీ దవాఖాన ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ధరణికుమార్, మెడికల్ ఆఫీసర్ శ్వేత, సీహెచ్‌వో వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ జ్యోతీ, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బలదేవరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత**

బస్తీ దవాఖానలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

**కొంగరకలాన్‌లో బస్తీ దవాఖాన ప్రారంభం**

ఆదిబట్ల : బస్తీ దవాఖానలతో పేద ప్రజల చెంతకే వైద్య సేవలు చేరుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఆర్తికా, వైస్ చైర్మన్ కోరే కళమ్మజంగయ్య, కౌన్సిలర్లు మహేందర్, శ్రీను, దాసు, మౌనిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బబ్లు, కోరే జంగయ్య, రవి, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, నారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962